


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
సోమవారం 08 సెప్టెంబర్ 2025

## మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులకు
# అధికారుల చర్యలు

నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన
ఉన్నతాధికారుల ఆదేశాలతో తక్షణ చర్యలు

**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ పరిధిలోని మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు నాసిరకం శీర్షికన నేటి దినపత్రిక సూర్య లో ఆదివారం ప్రచురితమైన వార్తకు హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు



మిగతా 2 లో..

## పెట్రోల్ బంకులు కనీస సదుపాయాలు లేవు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల పరిధిలో మొత్తం 7 పెట్రోల్ బంకులు ఉన్నప్పటికీ వినియోగదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏ బంకులోనూ అందుబాటులో లేవు.నేషనల్ హైవే పక్కన 2 బంకులు మల్కాపూర్ ఎక్స్ రోడ్ నుండి మునిదేవునిపల్లి వరకు %-% 4 బంకులు తొగర్ పల్లి గ్రామం 1 బంకు ఒక పెట్రోల్ బంకు తాత్కాలికంగా మూత పడగా ప్రస్తుతం 6 బంకులు పనిచేస్తున్నాయి.సదుపాయాల లేమి ప్రతి పెట్రోల్ బంకులో తప్పనిసరిగా ఉండవలసిన: ఫస్ట్

## పెన్షన్ పెంపుకై మహా గర్జన
# సన్నాహక సదస్సు



**రామచంద్రాపురం మేజర్ న్యూస్**
హైదరాబాద్, 7 సెప్టెంబర్ 2025: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పటాన్ చెరువు నియోజకవర్గం లోని తెల్లాపూర్ మున్సిపాలిటీ, రామచంద్రపురం మండలం, కొల్లూరు గ్రామం లోని బి ఆర్ జీ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల, వృద్ధుల వితంతువుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరిగింది. వికలాంగులకు 6 వేలు పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4 వేలు పెంచుతామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టి, మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్

మిగతా 2 లో..

## గణేష్ ఉత్సవ కమిటీ లడ్డుకు 15 లక్షల రికార్డు ధర

వేలం పాటలో గణేష్ లడ్డూ 15 లక్షలకు సొంతం చేసుకున్న జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పులగుర్ల లక్ష్మారెడ్డి
బొల్లారం మున్సిపల్ వీధుల్లో ఘనంగా నిమజ్జన శోభాయాత్ర



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నిమర్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక పాతా హనుమాన్ ఆలయ సమీపంలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమర్జనం మహెూత్సవాన్ని కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి 15 లక్షల తో లడ్డూని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా గణపతి కరెన్సీ మాలను స్థానికులు పి.ఆదికేశవరెడ్డి ఆరు లక్షల రూపాయలతో సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారికి లడ్డూ ను అందజేసి ఘనంగా సన్మానించారు. కాగా గణేష్ ఉత్సవ కమిటీ గత ఏడాది లడ్డు ఎల్లారెడ్డి 12.10 లక్షలకు ధరకు దక్కించుకోగా, ఈసారి 15 లక్షల రికార్డు ధర పలికింది. నిమజ్జన సందర్భంగా గ తేడాది లడ్డు సొంతం చేసుకున్న ఎల్లారెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. బొల్లారం ఉత్సవ కమిటీ విశేష పూజలు అందుకున్న గణపతి లడ్డూను వేలంపాటలో దక్కించుకోవడంపై పి.లక్ష్మారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆది దేవుని కృపాకటాక్షాలతోనే లడ్డు సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు బొల్లారం మున్సిపల్ వీధిలగుండా భారీ శోభాయాత్ర ఆటపాటలతో డీజే స్టెప్పులతో నిర్వహించి స్థానిక చెరువులో భక్తిశ్రద్ధలతో ఘనపయ్యను నిమర్జనం చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాకులు, స్థానిక నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు , మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో మల్కాపూర్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



2 లో..

# సమస్యల వలయంలో మల్కాపూర్



(మొదటి పేజీ తరువాయి..)

నేషనల్ హైవే పక్కనే చెత్త కుప్పలు మల్కాపూర్ ఎక్స్ రోడ్%–%మల్లేపల్లి పైపులైన్ మార్గం వరకు రహదారి ఇరువైపులా చెత్త పేరుకుపోవడం

కుత్బ్‌షాయిపేట పక్కన ఖాళీ స్థలంలో చెత్త డంప్ ఆపేయడంతో గ్రామంలోనే చెల్లాచెదురుగా నిల్వ ప్రత్యేక అధికారుల పాలన మొదలైందని నుంచే పారిశుద్ధ్యం మరింత దిగజారిందని స్థానికుల ఆవేదన డీటీసీపీ/గ్రామపంచాయతీ నిబంధనల విరుద్ధంగా వెంచర్లుబీ రోడ్లు, డ్రైనేజీ పూర్తి కాకముందే ప్లాట్ల విక్రయం పార్కుల కోసం కేటాయించాల్సిన 10% స్థలాలను కబ్జా జీం2 వరకు మాత్రమే అనుమతులు ఉన్నా, సెట్‌బ్యాక్‌లు లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు “కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరం%ొ%% సమగ్ర విచారణ చేసి పరిష్కారం చూపండి” ప్రజల విజ్ఞప్తిరియల్ ఎస్టేట్ దూసుకెళ్లిందిమౌలిక వసతులు వెనకబడ్డాయిసంగారెడ్డి పట్టణానికి ఆనుకుని, నేషనల్ హైవే పక్కనే ఉన్న మల్కాపూర్ గ్రామం రియల్ ఎస్టేట్‌తో కదిలిపోతోంది. ఫంక్షన్ హాల్స్, వ్యాపార సముదాయాలు, హాస్పిటల్స్, ప్రైవేటు విద్యాసంస్థలు. కొత్త వెంచర్లు, వందల సంఖ్యలో గృహనిర్మాణాలుఅన్నీ వేగంగా పెరిగినా, రోడ్లు%–%డ్రైనేజీ%–%పార్కులు వంటి మౌలిక వసతులు వేగంతో రావడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.ఎప్పీ కంపెనీ నుంచి తుంగమడుగు వరకు హైవే పక్కనే విపరీతమైన చెత్త కుప్పలు కనబడుతున్నాయి. మల్కాపూర్ ఎక్స్ రోడ్ నుంచి మల్లేపల్లి పైపులైన్ మార్గం వరకు గ్రామంలోకి వెళ్లే రహదారుల ఇరువైపులా “ఎక్కడ పడితే అక్కడ” చెత్త పేరుకుపోయింది. గతంలో శివార్ల నుంచి సేకరించిన చెత్తను కుత్బ్‌షాయిపేట పక్కన ఖాళీ స్థలంలో డంప్ చేసేవారు. అక్కడి ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పెడుతోందని ఆపివేయడంతో ఇప్పుడు చెత్త గ్రామం అంతటా నిలిచిపోయింది. కాల్చే సమయంలో వచ్చే దుర్గంధం, పొగతో పిల్లలు%–%వృద్ధులు ఇబ్బందులు ఎదురవుతున్నా యి కుదుబ్సాయిపేట గ్రామస్తులు తెలుపుతున్నారు

‘ప్రత్యేక అధికారుల’ పాలన

సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుంచి గ్రామాన్ని సందర్శించిన రికార్డులు లేవని స్థానికుల ఆరోపణ. ఫలితంగా రోజువారీ పారిశుద్ధ్య పర్యవేక్షణ, చెత్త తరలింపు, డ్రైనేజీ మరమ్మతులు వంటి పనులు ఆగిపోయి, సమస్యలు మరింత ఎక్కువ అయ్యాయి

వెంచర్ల అవకతవకలు

గ్రామపంచాయతీ/డీటీసీపీ నిబంధనల ప్రకారం విద్యుత్, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు పూర్తి అయిన తర్వాతే ప్లాట్లు అమ్మాలి. కానీ అనేక వెంచర్లలో ఈ పనులు పూర్తి చేయకముందే ప్లాట్ల అమ్మకాలు జరిగాయని ఆరోపణలు. ఇప్పుడు ఇళ్లు కట్టుకున్న యజమానులు రోడ్లు లేక, డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక పార్కుల కోసం గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10% స్థలాలను కూడా కొందరు నిర్వాహకులు అమ్మేసి వెళ్లిపోయిన సంఘటనలు ప్రజలు చూపిస్తున్నారు.

నిర్మాణ నిబంధనలు తుంచేసిన ఉదంతాలు

జీంటు వరకే అనుమతులు ఉన్నప్పటికీ, సెట్‌బ్యాక్‌లు విడవకుండా, డ్రైనేజీ మార్గాలు బ్లాక్ అయ్యేలా నిర్మాణాలు పెరిగాయి. రోడ్ల వెడల్పులకు అవసరమైన స్థలాలు విడవకపోవడంతో రాకపోకలు కష్టతరం అయ్యాయి.

“కలెక్టర్ గారు, దయచేసి స్పందించండి”

జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కేవలం కూత వేటు దూరంలోనే ఉన్న మల్కాపూర్ పరిస్థితి ఇలానే ఉంటే, మిగతా గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో ఆందోళన వ్యక్తమవుతోంది. చెత్త నిర్వహణపై తక్షణ చర్యలు, వెంచర్ అవకతవకలపై సమగ్ర విచారణ, పార్కు స్థలాల పునరుద్ధరణ, పూర్తి కాలేని రోడ్లు%–%డ్రైనేజీ పనులపై బాధ్యత నిర్ధారణ చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులకు అధికారుల చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

స్పందించారు. హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలతో మిషన్ భగీరథ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ కౌశిక్ తక్షణ చర్యలు చేపట్టారు. కొత్త బస్టాండ్ సమీపంలోని మెయిన్ వాల్ కు అవసరమైన క్యాప్ ను ఏర్పాటు చేయించారు రెండు మూడు రోజుల తర్వాత ఫిక్స్ చేస్తామని తెలిపారు. అదేవిధంగా సమీపంలోని ప్రధాన రహదారి పక్కన లీక్ అవుతున్న పైప్ లైన్ కు శాశ్వత మరమ్మత్తులు చేయించారు. దీంతో గత వారం రోజులుగా మంచినీటి సరఫరా నిలిపివేయడం జరిగింది. కాగా మిషన్ భగీరథ నాసిరకం పనులను సమన్వయం చేసుకుంటూ అధికారులు సామాన్య ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా మిషన్ భగీరథ నీటి సరఫరా ఆదివారం మధ్యాహ్నం నీటి సరఫరా చేశారు. తాగునీటి సరఫరాను సమయానుసారంగా చేపట్టాలని మున్సిపల్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా సమస్య పరిష్కారానికి కృషిచేసిన అధికారులకు సూర్య దినపత్రిక యాజమాన్యానికి మున్సిపల్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పెట్రోల్ బంకులు కనీస సదుపాయాలు లేవు

(మొదటి పేజీ తరువాయి..)

ఎయిడ్ బాక్స్, ప్రాథమిక చికిత్స మందులు రెస్ట్ రూములు రాత్రివేళ డ్రైవర్లకు విశ్రాంతి గదులు టైర్లలో ఉచిత గాలి నింపే సదుపాయం రోడ్డు వైపు సూచిక బోర్డులు ఏ బంకులోనూ ఈ సౌకర్యాలు లేవు. మల్కాపూర్ ఎక్స్ రోడ్ నుండి ముని దవుని పల్లి వరకు ఉన్న బంకులు కూడా 24ఐ7 అని బోర్డులు పెట్టినా అర్ధరాత్రి తర్వాత మూసేస్తున్నారు.వినియోగదారులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారులు వెంటనే అన్ని బంకులను తనిఖీ చేయాలినిబంధనల ప్రకారం వినియోగదారులకు కావాల్సిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి నేషనల్ హైవే మరియు మండల రోడ్లపై స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



# పెన్షన్ పెంపుకై మహా గర్జన సన్నాహక సదస్సు



(మొదటి పేజీ తరువాయి..)

చేసారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గుండె జబ్బు పిల్లల ప్రాణదాత, వికలాంగుల ఆత్మ బంధువు, వృద్ధులు, వితంతువుల పెద్ద కొడుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వై ప్రమోద్ మాదిగ, అధ్యక్షుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కొల్లూరు గ్రామంబీ వివిఎస్ రాజు మాదిగ, ఇంచార్జి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఎస్ పి, సంగారెడ్డిబీ తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం లోని ఉన్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు, ఒంటరి మహిళలు, పెన్షన్ పెంపుకై వేలాదిగా తరలి వచ్చారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371/ 9963980259

# గణేష్ నిమజ్జన శోభయాత్ర.



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణం లోని 33 వార్డులోని వసంత నగర్ యువసేన వినాయక నిమజ్జన శుభయాత్ర కార్యక్రమం ఆట పాటలతో మహిళాలు కోలాటం ఆడి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్నారు బ్యాండ్ బాజా తో యువత చిన్నారుల ఆటలతో ఉత్సాహం గా పాల్గొన్నారు ఈ సందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో వివిధ సేవలు అందించిన వారికీ అదే విదంగా కాలనీ పెద్దలకు కండువాలతో సన్మానం నించి గౌరవించి 33 వార్డ్ బి ఆర్ ఎస్ ఇన్చార్జి మురళి రాజారాం ఈట్టి కార్యక్రమం లో సోదరులకు కాలనీ యువత ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఇట్టి కార్యక్రమం లో వసంత నగర్ యువసేన నాయకులు మహేష్, సుమన్, కుమార్, శ్రీకాంత్, మనీల్ హన్మంత్, రాములు,మహిళ లు చంద్రకళ,కోట లక్ష్మి, పద్మ, శ్రీనిత దేవి, సంతోషి, జ్యోతి,లక్ష్మి,శ్రీదేవి, స్రవంతి, శృతి, రజిని మమత, మేఘన, కీర్తన, సక్కు బాయ్, కవిత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో వెల్టూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్ గౌడ్ కు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు లభించింది వెల్టూర్ పాఠశాలలో ఎస్జిటి గా పని చేస్తున్న మల్లికార్జున్ గౌడ్ కి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు రావడం పట్ల వెల్టూర్ గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా వినాయక నిమర్జనం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

వినాయక నిమజ్జనం సందర్భంగా శనివారం సంగారెడ్డి లోని పలు వినాయక మండపాలలో లడ్డూ వేలం రికార్డులను సృష్టించింది చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన లడ్డూ వేలం లో రికార్డు స్థాయిలో పద్దెనిమిది లక్షల కి జగ్గారెడ్డి కూతురు అల్లుడు దక్కించుకున్నారు.

అలాగే వడ్డే వీర హనుమాన్ దేవాలయం వినాయక మండపంలో తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో జరిగిన లడ్డూ వేలంలో రామాయంపేట మదు సూద నాచారి ఎనభై వేలకు దక్కించుకున్నారు అలాగే తోపాజీ హరీష్ సుమారు ముప్పై వేలకు లడ్డును దక్కించుకున్నారు. అలాగే మరో లడ్డు వేలంలో లక్ష్మణ్ గౌడ్ ఆరు లక్షల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు అలాగే మహంకాళి యూత్ అసోసియేషన్ శ్రీనగర్లో జరిగిన లడ్డూ వేలంలో అఖిల్ లక్ష రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయకుని నవరాత్రులు జరుపుకుని స్థానిక మహబూబ్ సాగర్ చెరువులో వినాయకులను ఘనంగా నిమర్జనం చేశారు.



# భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు....






## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని అమీన్ పూర్ పట్టణ పరిధిలో పెరుగుతున్న జనాభా-కు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో సహాయపడతాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ న్యూ సాయి భగవాన్ కాలనీలో రెండు లక్షల రూపాయల సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొంగతనాలు, దాడులు వంటి, సంఘటనలను రికార్డు చేయడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి, ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి ప్రజలకు భద్రత కల్పిస్తున్నారు. సీసీ కెమెరాల వలన సంఘటనలు వెంటనే గుర్తించ గలుగుతారు, పోలీసుల దర్యాప్తుకు స్పష్టమైన సాక్షాలను అందిస్తాయి సీసీ కెమెరాలు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సిఐ నరేష్, కొల్లూరు మల్లేష్, బాలరాజు, ప్రమోద్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, కృష్ణ ,జగదీష్ ,దాసు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్షల్లో లడ్డు.. గణేషుడు ముందు భక్తుల ఆనందం



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పట్టణ పరిధిలోని బీరంగూడ గుట్ట కమాన్ వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణేషుడు, నవరాత్రులు పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యను, భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించి, వివిధ హోమాలు ,హారతులు సాంస్కృతి , కార్యక్రమాలు నిర్వహించారు.శనివారం రాత్రి గణేశుని శోభాయాత్ర కన్నుల పండుగ, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో శోభాయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవరాత్రులు ముగించుకొని శనివారం శోభయాత్ర ప్రారంభం కాగానే భారీ గణేశుని లడ్డు వేలంపాట నిర్వహించాం, ఉత్సాహంగా భక్తులు లడ్డు వేలం పాటల పాల్గొన్నారు, చివరకు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ 4,60,000 నాలుగు లక్షల 60 వేలకు మహాగణపతి ప్రసాదాన్ని వారు సొంతం చేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో శోభ యాత్ర నిర్వహణ, భక్తుల తాకిడి మధ్య ఘనంగా శోభాయాత్ర సాగింపు, డప్పు బాజాలు నృత్యాలతో శోభయాత్ర ఉత్సాహం,నెలకొంది. గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలతో బీరంగూడ గుట్ట మార్మోగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ అధ్యక్షుల సమావేశం

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నిజాంపేట్ మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు సమావేశం 2025 సంవత్సరం స్థానిక ఎన్నికల గ్రామపంచాయతీ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించుటకు మండల స్థాయి అన్ని పార్టీల నేతలను ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంగ్రామ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ నిజాంపేట్ మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి రాధా కిషన్ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం విస్కీన్ పటేల్ జాలశంకర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన చిలుముల దుర్గయ్య శ్రీరామ్ కిష్టయ్య శ్రీరామ్ భూమయ్య కమ్మరి చిరంజీవి కాలువ మౌనిక బద్దారం సాయిలు కూలి సంగీత బేగరి గంగమని దేవి భాయ్ కు సీఎంఆర్ చెక్కులను ఆదివారం క్యాంప్ కార్యాలయంలో అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు

# గణపతి లడ్డును కైవసం చేసుకున్న ముస్లిం యువకుడు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలోని కాలనీలో శివ బజరంగి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి నవరాత్రుల పూజలు నిర్వహించారు. గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని మండపా నిర్వాహకులు శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ వేళ పాటలో గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు మొహమ్మద్ జహంగీర్ లడ్డు వేలం పాటలో పాల్గొని 14,916 రూపాయలకు వేలం పాట పాడి లడ్డూను కైవాసం చేసుకున్నాడు. దీంతో గ్రామంలో మతసామరస్యానికి నిదర్శనంగా లడ్డు కైవసం చేసుకోవడంతో హిందూ పండుగలో ముస్లిం యువకుడు భాగస్వామి కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేళ పాటలో తాను లడ్డు కైవసం చేసుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ముస్లిం యువకుడు మహమ్మద్ జహంగీర్ తెలిపారు.



# ఆత్మరక్షణకు కరాటే ఒక శక్తివంతమైన ఆయుధం..




## నీలం మధు ముదిరాజ్...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లి మున్సిపాలిటీ మొకిళ్ళ పరిధిలోని పి ఆర్ ఆర్ గార్డెన్ లో టి. కుమార్, మన్నె వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ స్టేట్ లెవెల్ సక్సెస్ చోటో ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... ఆరోగ్యానికి మేలు శరీరానికి వ్యాయామం అవ్వడం వల్ల శక్తి దారు డ్యాం పెరుగుతుంది. ఆత్మరక్షణ ఎమర్జెన్సీ సమయంలో మనల్ని మనం రక్షించుకోవడానికి కరాటే ఉపయోగపడుతుంది. ఆత్మవిశ్వాసం క్రమం తప్పకుండా కరాటే నేర్చుకోవడం వల్ల ధైర్యం ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. క్రమశిక్షణ కరాటేలో డిసిప్లిన్ చాలా ముఖ్యం ఇది జీవితంలోను అలవాటవుతుంది. క్రీడ అవకాశాలు నేషనల్ ఇంటర్నేషనల్ లెవెల్ లో స్పోర్ట్స్ గా అవకాశాలు లభిస్తాయి, మహిళలు తమ ఆత్మ రక్షణ కోసం ఉపయోగపడే కరాటే నేర్చుకోవాలి, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సేవతో జన్మదినం.... రక్తదానం చేపట్టిన యువత...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని లకడారం మాజీ ఎంపిటిసి రామ్ చంద్రారెడ్డి జన్మదిన పురస్కరించుకొని తలసేమియా బాధిత చిన్నారుల సహాయార్థం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు శ్రీధర్ పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ...సామాజిక సేవలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అవసర మున్న రోగులకు ప్రాణదానం అవుతుందని రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. యువత ముందుకు వచ్చి పెద్ద సంఖ్యలో రక్తదానంలో పాల్గొన్నారు. రామచంద్రారెడ్డి 70వ జన్మదినం సందర్భంగా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రక్తదానం మహాదానం అంటూ వైద్యులు ప్రముఖులు సందేశం ఇచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. ఆసుపత్రులకు రక్త నిల్వలు పెంచడానికి శిబిరం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడపతి రవికుమార్, రాఘవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మహేష్ కుమార్, రామ్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి, వెంకన్న, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వివేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, కార్మికశాఖ మంత్రి ??? జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలన్నారు అని తెలిపారు

# కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26,000 పెంచాలి

**చట్టబద్ధమైన ఈఎస్ ఐపిఎఫ్ బోనస్ సౌకర్యాలు కల్పించాలి**

**సిసాల కంపెనీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్**





**కొండాపూర్ మేజర్ న్యూస్**

కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు కనీస వేతనం రూ 26 వేలకు పెంచాలని చట్టబద్ధమైన ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ వంటి సౌకర్యాలు కల్పించాలని సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు ఈరోజు కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామ పరిధిలోని సీసాల కంపెనీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఐటియు సిపిఎం నాయకులు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ సిసాల కంపెనీలో కార్మికులు ప్రమాదకర పరిస్థితిలో పనిచేస్తున్నారని అన్నారు ఐదారు సంవత్సరాలుగా పనిచేస్తున్న తక్కువ జీతాలు ఇస్తున్నారని అన్నారు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ వంటి సౌకర్యం కల్పించడం లేదని అన్నారు కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# 6 లక్షలతో గణనాథుని కరెన్సీ మాల దక్కించుకున్న పి.ఆది కేశవరెడ్డి



బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత హనుమాన్ ఆలయ సమీపంలో బొల్లారం గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని కరెన్సీ మాలను స్థానికులు పుల్లగుర్ల ఆది కేశవరెడ్డి వేలంపాటలో రికార్డు ధర ఆరు లక్షలతో సొంతం చేసుకున్నారు.. ఆదివారం నిర్వహించిన గణనాథుని నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఆది కేశవరెడ్డి ఏకంగా 6 లక్షలు వేలం పాట పాడి గణనాథుని మెడలో నవరాత్రులు పూజలు అందుకున్న కరెన్సీ మాలను దక్కించుకున్నారు. ఆది దేవుని మెడలోని కరెన్సీ మాలను తాను దక్కించుకోవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఎంతో పవిత్రమైన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆది కేశవరెడ్డిని ఘనంగా సన్మానించి కరెన్సీ మాలను ఆయన మెడలో వేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# గొల్లపల్లిలో రికార్డు ధర



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం గొల్లపల్లిలో గణేశ్ ఉత్సవాల సందర్భంగా హనుమాన్ ఆలయం వద్ద జరిగిన వినాయక లడ్డు వేలంలో పర్వేద రాంరెడ్డి తనయుడు ప్రభాకర్ రెడ్డి రూ.1,51,000కు లడ్డును సొంతం చేసుకున్నారు. అనంతరం ఆయన లడ్డును శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు, గ్రామస్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు. గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థించినట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భజన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్కు పిఆర్టియు వ్యతిరేకం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్కు పీఆర్టియు వ్యతిరేకమని ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో మాజీ ఎమ్మెల్సీ మోహన్రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటవెంటనే చెల్లించాలని, 5 డిఎలను వెంటనే విడుదల చేసి, పీఆర్సీ అమలు చేయాలని, ఏకీకృత సర్వీసు నిభంధనలు అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, అన్ని పాఠశాలల్లో ప్రీప్రైమరీని ప్రారంభించాలని, ఇంగ్లీష్మీడియం బోధనకు సరైన సౌకర్యాలు కల్పించాలని, అన్ని పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్టియు రాష్ట్ర నాయకులు దామోదర్రెడ్డి, వంగా మహేందర్రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకట్రెడ్డి, సిద్దిపేట జిల్లా పీఆర్టియు అధ్యక్షుడు శశిధరశర్మ. పీఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సబ్బని శ్రీనివాస్, వేమారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆశయ్య. రామచంద్రాచారి. ఉపాధ్యాయులు గోపి, ప్రసన్న. సంతోష్, కిషోర్చారి. పాండు తదితరులున్నారు.



# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శ......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస**

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉమ్మడి కొండపాక ప్యాక్స్ వైస్ చైర్మన్ పిష్కి అమరేందర్ ఆయన మాతృమూర్తి భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకొని ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డమైనా రవీందర్,తదితరులు ఉన్నారు.

# వినాయక లడ్డు ప్రసాదం దక్కడం మా అదృష్టం:

కొల్చారం మేజర్ న్యూస్



మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో వినాయక నవరాత్రులు ఘనంగా జరిగాయిఈ నవరాత్రుల్లో ఆది గణపతి తొలి పూజ అందుకునే మహాగణపతి సమక్షంలో నవరాత్రులు పూజల్లో ఉన్న వినాయకుని లడ్డూ ప్రసాదం వివిధ వినాయక కమిటీ సభ్యులు వినాయక శోభయాత్రలో పాల్గొని వేలంపాటలు దక్కించుకున్న భక్తులు చత్రపతి శివాజీ లడ్డు మహా ప్రసాదం రాజ్ పేట గ్రామస్తులు రాజా గౌడ్ 16500 కు వేలంపాటలో కైవసం చేసుకున్నాడు జూలకంటి నాగేందర్ ఆర్టీసీ 13 వేలకు లడ్డు ప్రసాదం వేలం పాటలో దక్కించుకొని సంతోష్ వ్యక్తం చేశారు పేటారి శ్రీనివాస్ 10500 రూపాయలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు మహాగణపతి మెడలోని మణిహారం 5516 రూపాయలకు రాజేందర్ గౌడ్ వేలంపాటలో కైవసం చేసుకున్నారు కొల్చారం లోని శివాలయం లోని మహాగణపతి లడ్డు ప్రసాదం ముత్యం ప్రవీణ్ కుమార్ 5555 వేలం పాటలో కైవసం చేసుకున్నారు వర్కల నరసింహులు 5611 వేలంపాటలో లడ్డు ప్రసాదం అందుకున్నారు ఈ మహాగణపతి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు వేదమంత్రాల తో పూజలు అందుకున్న గణపతి లడ్డు మహా ప్రసాదం వేలం పాటలో దక్కించుకోవడం మా అదృష్టమని తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్యం ప్రవీణ్ కుమార్ జులకంటి సంగమేశ్వర్ నాగేందర్ గంగసాని రాజిరెడ్డి సాకేత్ క్రాంతి సాయి అఖిల్ ప్రేమ్ ముత్యం రఘు తమ్మలి సంతోష్ రాజేందర్ గౌడ్ వర్కల శేఖర్ రామా గౌడ్ అశోక్ గౌడ్ శివ గౌడ్ పట్లూరి నర్సింహులు చిన్న రాములు భాస్కర్ భద్ర కమ్మరి శ్రీధర్ వనమాల శ్రీధర్ అనిల్ వడ్ల శ్రీనివాస్ ముత్యం అనిల్ ముత్యం అఖిల్ కమ్మరి దుర్గపతి దీక్షిత్ సంజయ్ ప్రసాద్ యశ్వంత్ మహాగణపతి భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని ని లడ్డు వేలం పాటను విజయవంతం చేశారు.



అడ్డుకట్టతో నీటీ ప్రజాహాన్ని ఆపోచ్చు కానీ డబ్బు కట్టలతో ఊపిరిని ఆపలేము ధనం ఇచ్చే ధైర్యం కంటే కష్ట సమయంలొ మన అనుకున్న వాళు ఇచ్చే ధైర్యం చాలా గొప్పది ధనం ఉందని అయిన వాళ్లను దూరం చేసుకోకండి.

*ఓ మానవుడా నిజం తెలుసుకో ! కొన్నాళ్ళే నీ జీవితం చివరికి మట్టిలో కలవక తప్పదు!ఎక్కడ నీ ఆస్తీ, అంతస్తులు ?*
*ఎక్కడ నీ పదవి ?*
*ఎక్కడ నీ పలుకుబడి?*
*ఎక్కడ నీ కుటుంబం ?*
*ఎక్కడ నీ బందువులు ?*
*ఎక్కడ నీ గర్వం, అహంకారం, స్వార్థం, నేను నాది అనే విధానం మార్చుకో.శాస్త్ర సాంకేతిక రంగాలలో నీవు ఎంత అభివృద్ధి సాధించినా. ఎన్ని కోట్లకు పడగెత్తినా. ఇదేగా నా చివరి జీవితమజిలీ అని మరవకు సోదరా ! బతికే నాలుగు రోజులు పది మందికి మంచి చేయటం మరవకు సోదర.అందరూ బాగుండాలని వేడుకోవాలి అందులో మనం ఉండాలి అని కోరుకోవాలి.*

**మీ ... సూర్య సీనియర్ జర్నలిస్ట్ లిగజ్వేల్ 9550467294 8074724490**

# ఘనంగా సూర్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక నిమజ్జనం

తూప్రాన్ : మేజర్ న్యూస్



తూప్రాన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని డైలీ కూరగాయల మార్కెట్ సమీపంలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జనంలో శోభయాత్ర కనుల పండుగ కొనసాగింది, తొమ్మిది రోజులపాటు వినాయక నవరాత్రాలు నిత్య పూజలు ధూప దీప నైవేద్యాలతో హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు, శనివారం సాయంత్రం తూప్రాన్ పట్టణంలోని సూర్య నగర్ విఘ్న వినాయకుని వద్ద భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేస్తూ కోలాటంలాడారు యువత కేరింతల మధ్య సూర్య నగర్ నుండి సుమారు కిలోమీటర్ మేరకు శోభయాత్ర వినాయక సాగర్ లో నిమజ్జనం చేశారు, ఘనంగా లడ్డు వేలం పాట 45 వేల యావపూర్ మహేష్ అనే భక్తుడు వేలంపాట పాడి దక్కించుకున్నాడు, ఈ కార్యక్రమంలో చెరుకు మహిపాల్ రెడ్డి, సీనియర్ పత్రికలు రామస్వామి, చెలిమెల ప్రహ్లాద్, కుమార్, మహేష్, కృష్ణ, నాని వెంకట్, జానీ, అరకలి మల్లేష్, బుడ్డ ప్రశాంత్, సాయిరాం, కిషోర్, మధు, మంగలి అశోక్, బుడ్డ సాయి, సన్నీ , బాబు,సూర్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



## రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ఉపాధ్యాయుల జాబితాలో గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు కె దీక్ష కు స్థానం గుర్తింపు :

కౌడిపల్లి మేజర్ న్యూస్ :



రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవం సందర్భంగా ప్రకటించిన అత్యుత్తమ ఉపాధ్యాయుల జాబితాలో కౌడిపల్లి గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాలకు గతంలో పనిచేసిన శ్రీమతి కె దీక్ష స్థానం సంపాదించారనీ ప్రస్తుత ప్రిన్సిపల్ ఫణి కుమార్ పేర్కొన్నారు. ఈ పురస్కారం హైదరాబాద్ లోని హరిహర కళాభవన్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ సంచాలకులు యోగితారణా ఐఎఎస్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంచాలకులు దేవసేన ఐఎఎస్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం జరిగిందన్నారు. ఈ సంధ్బంగా గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవం సందర్భంగా ప్రకటించిన అత్యుత్తమ ఉపాధ్యాయుల జాబితాలో స్థానం సంపాదించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తను కౌడిపల్లి గిరిజన గురుకుల బాలుర పాఠశాల కె దీక్ష 2018 నుండి ఇదే పాఠశాలలో టిజిటి సాంఘీక శాస్త్రము ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, సంస్థ కు ఎనలేని కృషి చేశారని, తద్వారా ఈ రోజు కౌడిపల్లి గిరిజన గురుకులానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చారని ప్రిన్సిపాల్ ఫణికుమార్ సిబ్బంది విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు.

# సుమనమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**రామాయంపేట మేజర్ న్యూస్** నిజాంపేట మండల పరిదిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి .రవీందర్ తల్లి సుమనమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి ఆదివారం తిప్పనగుల్ల గ్రామానికి చేరుకొని సుమనమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రవీందర్ ను పరామర్శించి మనో ధైర్యాన్ని తెలిపారు.సుమనమ్మ మరణించడం చాలా బాధాకరమని అన్నారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

అదేవిదంగా నార్ల పూర్ గ్రామానికి చెందిన బెజనమైన అనసూయ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.

వీరి వెంట మండల అధ్యక్షుడు పరిపటి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ .గోపరి.నర్సింలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు.అబ్దుల్ సొసైటీ ,మాజీ చైర్మన్.కిష్ట రెడ్డి, నాయకులు యాదగిరి స్వామి, వెంకటస్వామి గౌడ్,రంజిత్ గౌడ్, నాయిని .లక్ష్మణ్ నరేందర్ , అజీజ్, ఉన్నారు .

# తిప్పనగుల్ల హైదర్ చెరువు కెనాల్ కాలువను వెంటనే మరమ్మతులు చేపట్టాలి


- రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- రామాయంపేట నుండి నిజాంపేట్ , నస్కల్ వెళ్లే దారిలో తాత్కాలిక రోడ్ పనులు వెంటనే చేపట్టాలి
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**రామాయంపేట మేజర్ న్యూస్** నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో గల హైదర్ చెరువు కాళేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ కాలువను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, పరిశీలించారు. హైదర్ చెరువుకు కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు వచ్చేవి.గత మూడు సంవత్సరాల క్రితం పుష్కలంగా పంటలు పండేవి,గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కెనాల్ కాలువ తెగిపోవడంతో రైతుల పంట పొలాలు నీట మునిగి పంట నష్టం వాటిలింది అన్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ..కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా హైదర్ చెరువుకు నీళ్లు వచ్చేవని భారీ వర్షాలకు హైదర్ చెరువు నుండి కెనాల్ కు నీళ్లు రివర్స్ పోవడం ద్వారా కాలువ తెగిపోవడం జరిగింది అన్నారు. రైతుల పంట పొలాలు ముని పోడమే కాకుండా చెరువులో నీళ్లు లేకుండా పోతున్నాయని ఆరోపించారు.ఇరిగేషన్ అధికారులకు అడిగితే మాకు సంబంధం లేదని కాళేశ్వరం ప్రాజెక్టు వాళ్లకు సంబంధం అనడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి త్వరగా తెగిపోయిన కాలువ పనులను పునరుద్ధరించాలని సూచించారు. ఇట్టి విషయాన్ని ప్రజావాణి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. భారీ వర్షాలకు బ్రిడ్జిలు కల్వర్టులు దెబ్బ తినడంతో రామయంపేట నుండి సిద్దిపేటకు వెళ్లేదారి లో నందిగామ బ్రిడ్జి కృంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా కల్వకుంట నుండి పులిమామిడి ప్రగతి ధర్మారం నుండి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు.నిజాంపేట నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కూలిపోయి వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఈ రెండు మూడు రోజులలో దెబ్బతిన్న బ్రిడ్జి కల్వర్టుల పనులు ప్రారంభించక పోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు,పంట పొలాలలో ఇసుక మేటలు పెట్టడం ద్వారా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,మాజి సొసైటీ చైర్మన్ పప్పుల. కిష్టారెడ్డి, నాయకులు వెంకటస్వామి గౌడ్, రంజిత్ గౌడ్ ,నాయిని లక్ష్మణ్, నరేందర్ నాయక్, మొగులస్వామి, రమేష్, వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు...

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి

**రామాయంపేట మేజర్ న్యూస్** నిజాంపేటమండల పరిదిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి రవీందర్ తల్లి సుమనమ్మ (85)అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే నార్ల పూర్ గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తల్లి బెజనమైన అనసూయ(65) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందె కొండల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ సర్పంచ్ సంగు స్వామి, స్వామి,గోపరి నర్సింలు,చల్మేటి నాగరాజు, సూరా రాములు, పంపరి నగేష్,తిరుమల్ గౌడ్, తాడెం మల్లేశం,పాల్గొన్నారు.



## బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రామాయంపేట మేజర్ న్యూస్** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జాల భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు చల్మేటి భాగ్యలక్ష్మి నరేందర్,దంపతులు వారి కుటుంబానికి 5వేల రూపాయలతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందిస్తున్న చల్మేటి భాగ్యలక్ష్మి నరేందర్,కు గ్రామస్తులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాల పోచయ్య, గరుగుల సుధాకర్,గెరిగంటి బాబు,అమర్,తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటు చేసిన రాజా యూత్



**టేక్మాల్: సూర్య మేజర్ న్యూస్.** టేక్మాల్ మండలం ధనురా గ్రామంలో స్థానిక ఎస్సై రాజేష్ సూచనల మేరకు తక్షణమే స్పందించి విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజా యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన కూడలిలలో చౌరస్తా ప్రాంతాలలో యూత్ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు, గ్రామానికి ఎంతో సెక్యూరిటీగా ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు బిగించి గ్రామాభివృద్ధికి దోహదపడుతున్న రాజా యూత్ సంఘ సభ్యులను స్థానిక ఎస్సై రాజేష్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గౌతం రాజ్, గ్రామ పెద్దలు అభినందించారు. ఇందులో రాజాయుత్ సంఘ సభ్యులు దస్తగిరి, అంజన్న అభిషేక్ శ్రీను దుర్గాప్రసాద్ వెంకటేష్ మల్లేశం సన్నీ మహేష్ సుదర్శన్ కిషోర్ మధు ప్రణీత్ కన్నా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక రాజేష్ రాజా యూత్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా వకీల్ సాబ్ రామారావు జన్మదిన వేడుకలు



**కొండాపూర్ మేజర్ న్యూస్** కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా కోర్టు అడ్వకేట్ రామారావు దేశ్పాండే జన్మదిన వేడుకలు మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించారు. రామారావు మాట్లాడుతూ "నాకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. పేదలకు ఉచితంగా న్యాయ సలహాలు ఇవ్వడం, కేసులు వాదించడం కొనసాగిస్తాను. అలాగే గ్రామంలో, మండలంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తాను" అన్నారు.గ్రామస్తులు, మండల ప్రజలు ఆయనకు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి** ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం పూర్తయేలా పనులలో వేగం పెంచాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ. 5 కోట్ల వ్యయంతో ఇందిర మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# వినాయక లడ్డు ప్రసాదం దక్కడం మా అదృష్టం



**కొల్చారం మేజర్ న్యూస్.** మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో వినాయక నవరాత్రులు ఘనంగా జరిగాయిఈ నవరాత్రుల్లో ఆది గణపతి తొలి పూజ అందుకునే మహాగణపతి సమక్షంలో నవరాత్రులు పూజల్లో ఉన్న వినాయకుని లడ్డూ ప్రసాదం వివిధ వినాయక కమిటీ సభ్యులు వినాయక శోభయాత్రలో పాల్గొని వేలంపాటలు దక్కించుకున్న భక్తులు చత్రపతి శివాజీ లడ్డు మహా ప్రసాదం రాజ్ పేట గ్రామస్తులు రాజా గౌడ్ 16500 కు వేలంపాటలో కైవసం చేసుకున్నాడు జూలకంటి నాగేందర్ ఆర్టీసీ 13 వేలకు లడ్డు ప్రసాదం వేలం పాటలో దక్కించుకొని సంతోష్ వ్యక్తం చేశారు పేటారి శ్రీనివాస్ 10500 రూపాయలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు మహాగణపతి మెడలోని మణిహారం 5516 రూపాయలకు రాజేందర్ గౌడ్ వేలంపాటలో కైవసం చేసుకున్నారు కొల్చారం లోని శివాలయం లోని మహాగణపతి లడ్డు ప్రసాదం ముత్యం ప్రవీణ్ కుమార్ 5555 వేలం పాటలో కైవసం చేసుకున్నారు వర్కల నరసింహులు 5611 వేలంపాటలో లడ్డు ప్రసాదం అందుకున్నారు ఈ మహాగణపతి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు వేదమంత్రాల తో పూజలు అందుకున్న గణపతి లడ్డు మహా ప్రసాదం వేలం పాటలో దక్కించుకోవడం మా అదృష్టమని తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్యం ప్రవీణ్ కుమార్ జులకంటి సంగమేశ్వర్ నాగేందర్ గంగసాని రాజిరెడ్డి సాకేత్ క్రాంతి సాయి అఖిల్ ప్రేమ్ ముత్యం రఘు తమ్మలి సంతోష్ రాజేందర్ గౌడ్ వర్కల శేఖర్ రామా గౌడ్ అశోక్ గౌడ్ శివ గౌడ్ పట్లూరి నర్సింహులు చిన్న రాములు భాస్కర్ భద్ర కమ్మరి శ్రీధర్ వనమాల శ్రీధర్ అనిల్ వడ్ల శ్రీనివాస్ ముత్యం అనిల్ ముత్యం అఖిల్ కమ్మరి దుర్గపతి దీక్షిత్ సంజయ్ ప్రసాద్ యశ్వంత్ మహాగణపతి భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని ని లడ్డు వేలం పాటను విజయవంతం చేశారు.



# రష్యా క్యాన్సర్ వ్యాక్సిన్ సిద్ధం

**మాస్కో :** ప్రాణాంతక క్యాన్సర్ నివారక మందు ఎంటెరోమిక్స్ వ్యాక్సిన్‌ను రష్యా శాస్త్రజ్ఞులు రూపొందించారు. ప్రయోగశాల పరీక్షలకు దీనిని సిద్ధం చేశారు. ఎంఆర్ఎన్ఎ టెక్నాలజీ ఆధారంగా ఈ టీకాను తయారు చేసినట్లు శాస్త్రజ్ఞులు తెలిపారు. కొవిడ్ 19 టీకాను కూడా ఈ పద్ధతిలోనే కరోనా దశలో విజయవంతంగా రూపొందించారు. మనిషి శరీరంలో క్యాన్సర్ కణాలను దెబ్బతీసేందుకు వీలుగా ఈ టీకా ప్రోటీన్లను ఉత్పత్తి చేస్తుంది. మనిషి కణజాలంలోని క్యాన్సర్ కారక కణాలను గుర్తించి, వాటిపై దాడికి ఈ వ్యాక్సిన్ ద్వారా వీలేర్పడుతుంది. కణజాలాల్లోని శక్తివంతమైన రోగనిరోధక శక్తిని ప్రాతిపదికగా చేసుకుని రూపొందించే శాస్త్రీయ పద్ధతిని ఎంఆర్ఎన్ఎ టెక్నాలజీగా వ్యవహరిస్తారు. ప్రస్తుతానికి క్లినికల్ టెస్టులకు దీనిని పంపించారు. అక్కడ కూడా దీని పనితీరు బాగా ఉంటే, దీనిని రష్యా ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకుంది. క్యాన్సర్ టీకా గురించి రష్యాకు చెందిన ఔషధ అధికారిక ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబిఎ) అధికార ప్రకటన వెలువరించింది. సంవత్సరాల తరబడి సాగిన పరిశోధనల తరువాత ఈ టీకాను రూపొందించినట్లు సంస్థ డైరెక్టర్ వెరోనిక స్కదర్‌త్సోవ తెలిపారు.



# కోరిక తీర్చిన విఘ్నేశ్వరుడు

## - లడ్డు వేలంలో మళ్లీ దాస్ విజయం

## - ఆటో కార్మికుని భక్తిని కనికరించిన వినాయకుడు





**కొండాపూర్ మేజర్ న్యూస్** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు ఎం.దాస్ కుటుంబం వినాయకుడిపై భక్తి విశ్వాసాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గత సంవత్సరం శివసేన యూత్ గణేష్ మండపం వద్ద నిర్వహించిన లడ్డు వేలంలో 32 వేల రూపాయలకు లడ్డూ కైవసం చేసుకున్న దాస్, పిల్లలు కావాలని వినాయకుడిని మొక్కుకున్నారు. భక్తి ఫలించింది. ఈ సంవత్సరం ఆయనకు కూతురు పుట్టింది. కోరిక తీర్చిన విఘ్నేశ్వరుడికి కృతజ్ఞతగా, మళ్లీ గణేష్ నవరాత్రుల ముగింపు శోభాయాత్ర సందర్భంగా జరిగిన లడ్డు వేలంలో 45 వేల రూపాయలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ "గత సంవత్సరం పిల్లలు కావాలని మొక్కుకున్నాను. ఈ సంవత్సరం కూతురు పుట్టింది. విఘ్నేశ్వరుడు మా కోరిక తీర్చాడు. ఆ ఆనందంలోనే ఈసారి కూడా లడ్డూ కొనుగోలు చేశాను. వినాయకుడి దయతో అందరు గ్రామస్థులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. లడ్డూను గ్రామస్తులకు, గణేష్ భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో లడ్డు వేలం ఘనంగా జరిగింది.

# భారత్‌లో అతిపెద్ద రైలు సొరంగం



**న్యూఢిల్లీ:** ఉత్తరాఖండ్‌లోని దేవ్‌ప్రయాగ్, జనసు మధ్య 14.57 కిమీ.ల విస్తీర్ణం ఉన్న భారత్‌లోని అతి పొడవైన రైలు సొరంగంను పూర్తిచేశారు. హిమాలయ పర్వత ప్రాంతంలో ఇద్దరు మెషిన్ ఆపరేటర్లు రాత్రింబవళ్లు తొలిచి ఈ సొరంగంను పూర్తిచేశారు. ఈ సొరంగం ప్రతిష్టాత్మకమైన 125 కిమీ. రిషికేశ్-కర్ణప్రయాగ్ రైలు లింక్ ప్రాజెక్ట్‌లో భాగం, దీనిని రైల్వే మంత్రిత్వ శాఖ డిసెంబర్ 2026 నాటికి అమలులోకి తీసుకురాడానికి రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్‌కు అప్పగించారు. జర్మన్ తయారీ టిబిఎం మెషిన్‌తో ఈ సొరంగాన్ని తవ్వారు. కాగా టిబిఎంను హిమాలయ ప్రాంతంలో రైల్వే ప్రాజెక్టుకు తొలిసారి ఉపయోగించినట్లు ఎల్ అండ్ టి అధికారులు తెలిపారు. సొరంగంలో టిబిఎంను ఆపరేట్ చేయడం అన్నది అంత సులభ సాధ్యం ఏమి కాదని ఆపరేటర్ బల్జిందర్ సింగ్(44) తెలిపారు. ఆయనతో పాటు ఆయన సహచరుడు రామ్ అవతార్ సింగ్ రాణా(52) కూడా 'శక్తి' అనే జర్మన్ టిబిఎంను ఆపరేట్ చేశారు.